# సన్మానంలో సైక్లోన్

నలభై తొమ్మిదో మెట్టు మీద నారదులవారు కాలుజారి పడబోయి, నిలదొక్కుకున్నారు. బొటనవేలికి చిక్కుపడ్డ గ్లాస్గో పంచెను తప్పించుకుని నిట్టూర్చారు.

"ఈ ఇంద్రుడికి చెప్పి చెప్పి విసుగెత్తిపోయింది. హెలికాప్టరు కాకపోయినా కనీసం ఎలక్ట్రిక్ లిఫ్టయినా ఉంటే రోజుకు రెండుసార్లు వార్తలు చేరవేసే వాడిని. ఇదివరకల్లా మంత్ర తంత్రాలు పని చేసినా యింత యిబ్బంది లేకపోను. అవి సినిమా నారదుడికి తప్ప నాకు పనిచేయడం మానుకున్నాయి" అనుకున్నాడు నారదుడు. అనుకుంటూనే అతను ఒక్కొక్క మెట్టూ హడావిడి పడుతూ ఎక్కుతున్నాడు.

అతని గ్లాస్కో పంచె నీళ్లోడుతోంది తలమీద కుంభవృష్టిగా కురుస్తోంది. పాపం, కోట్లాధిక వృద్ధు కోరుకున్నంతలో యింద్రలోకానికి ఎగిరి పోగలిగినవాడు. ఇవాళ రెక్కలు తెగిన పక్షిలా కాయకష్టంమీద ఆధారపడి, వుండివానలో, సుడిగాలిలో, గజగజ వణకుతూ యింద్రలోకపు మెట్లెక్కి పోతున్నాడు.

అందించవలసిన వార్త అతి అర్జంటైనాగానీ, అంతకు మించినదైనాగానీ అది చేరుకోవలసిన సమయానికే చేరుకుంటుంది. మధ్య నాకెందుకీ హడావిడి అని సణుకున్నాడతను.

గుంటూరులో గొప్ప జడివాన. ఒంగోలులో ఒకే కుంభవృష్టి, మొలలోతు నీళ్ళలో బెజవాడ బేజారెత్తిపోతోంది. పలూరులో ఏటికి పోటొచ్చింది. అమలాపురం అల్లకల్లోలమైపోతోంది. శ్రీకాకుళం చీకాకెత్తిపోయింది, ఇన్ని తాజావార్తలు. ఇవన్నీ మహేంద్రుల ముందు విన్నవించాలని నారదులవారి తొందర.

• • •

వై. రాంబాబు అండ్ శాయి

భాగ్యనగరంలో ఒక భవంతిలో షెర్లిన్ లాల్చీ వేసుకున్న కవిపుంగవుడొకాయన అంటున్నాడు —

"అన్ని ప్రయత్నాలు సక్రమంగా చేశాము. కావలసినసరంజామా అంతా రెడీగా ఉంది. ఇంద్రప్రస్థం నుంచి మంత్రి వర్యులిద్దరు రావడానిక్కూడా అంగీకరించారు. ఇరవై అయిదేళ్ళ నటజీవితాన్ని అద్భుతంగా ఈడ్చుకొచ్చిన మహా అదృష్టశాలికి ఘన సన్మానం చేయడానికి ఒక్క వాతావరణం మినహా మరే అభ్యంతరంలేదు. సరిగా సన్మానం జరగవలసిన రోజు నాటికి కోస్తా ఆంధ్రప్రాంతం పెను తుపానులో చిక్కుకోడం చాలా ఆశ్చర్యంగా ఉంది..."

"అంతా రెడీగా ఉండగా ఫంక్షన్ ఆపుజేయడం నాకేం బావుండలేదు" అన్నారు ప్రొడ్యూసర్ ఎ. యం. రెడ్డిగారు.

"నా ఉద్దేశం కూడా డిటో" అన్నారు డైరెక్టర్ డి. యఫ్. రెడ్డిగారు

• • •

(తరువాయి 24-వ పేజి)

ధర్మవరం సిల్కుహౌస్

దీపావళి శుభాకాంక్షలు

వివాహాదిశుభకార్యములకు మావద్దఖరీదుచేయు ప్రసిద్ధిగన్న ధర్మవరము, కంచీపురం, పట్టుచీరెలు, బెనారస్‌చీరెలు, బెంగుళూరుపట్టు చీరెలు, నూలుచీరెలు సరసమయినధరలకు విక్రయించబడును

ఫోన్ నెం: 74086

ధర్మవరం సిల్కుహౌస్, జనరల్ బజార్
సికింద్రాబాద్

(9 పేజీ నుండి)

నారదుల వారందజేసిన వార్త మహేంద్రునికి ఆశ్చర్యాన్ని కలిగించింది,

"ట్రిప్ వాడలో యిప్పుడు కుండ పోతగా వర్షమా! ఏమి యీవింత!" అని ముక్కుమీద వేలేసుకని, ఎప్పుడూ పాత సింహాసనంమీద కూర్చుని ఉండడం వల్ల పట్టిన తిమ్మిరిని గోళ్ళతో సముదాయించి, 'ఈ వింతకు గల కారణం ఏమంత ఆలోచించు నారదా!' అని ఆపలించాడు స్వర్గాధిపతి.

నారదుడు నారాయణ అనడం ఎప్పుడో మానేశాడు ఒకసారి బుర్ర గోక్కుని, బొజ్జవంక చూసుకున్నాడు. పొద్దుట ఎప్పుడో తిన్న సాంబార్ యిడ్లీ రుచి జ్ఞాపకం వొచ్చింది. సైగల్ పాడిన పాతపాట ఒకటి పాడుకుంటూ తంబుర మీటుకుంటూ గబగబా హోటల్ లో మనోరమకు బయలు దేరాడు

కేష్ కౌంటర్ లో కూచున్న మనోరమ పలకరించింది. నారదుడు ఆశీర్వదించాడు. ఊతప్పం తింటూ ఉండగా అతనికి పక్కనించి గుసగుసలు విన్పించాయి.

"కోస్తా జిల్లాల్లో తుఫానుకు, భారీ వర్షానికి కారణం ఏమిటో తెలుసా!" అని అడిగాడు ఒకయకుడు.

"ఏమో నాకేం తెలుసు" అన్నాడు రెండో యకుడు.

"చెబితే ఆశ్చర్యపోతావు, ఏడుపు కొండ దగ్గర దృశ్యం భలేగా ఉందిలే"

"ఇష్ ! మనప్రక్కన కలహాభోజను డున్నాడు చూశావా!"

అంతే మరి గుసగుసలు విన్పించలేదు నారదుడు అతిచల్లటి . కోకో - కోలా తాగి, శివాజీపాన్ బిగించి, ఏడుపు కొండదగ్గర దృశ్యం చూచేందుకు బయలుదేరాడు.

అక్కడ —

కురువృద్ధులు గోలపెడుతున్నారు. గడ్డాలు పీక్కుంటున్నారు. గుండెలు బాదుకుంటున్నారు. కంటికి మంటికిఏక ధారగా ఏడ్చేస్తున్నారు.

ఆ దృశ్యం అతి హృదయ విదారకంగా ఉంది. కారణం తెలీకపోయినా పేచీకోరు మునికి కన్నీళ్ళొచ్చాయి. విచారంగా తంబురమీద టింగ్ టింగ్ మన్నాడు.

"కారణం తెలియదుగాని కోస్తా ఆంధ్ర నుంచి చచ్చి వచ్చిన ప్రఖ్యాత పురుషులందరూ ఏడుపుకొండ దగ్గర భయంకరంగా విలపిస్తున్నారు. ఆదృశ్యం చూడలేకపోయాను. ఆ ఏడుపుకు నాకూడా ఏడుపొచ్చింది సార్" అన్నాడు నారదుడు, ఇంద్రునితో.

ఇంద్రుడు ఆలోచనల్లో యిరుక్కున్నాడు.

"గుంటూరులో 43 దుక్కులు, ఒంగోలులో 45 దుక్కులు, బెజవాడలో 38 దుక్కులు, కాకినాడలో 32 దుక్కులు, ఏలూరులో 35 దుక్కులు, విశాఖలో 22 దుక్కులు, చీపురుపల్లిలో 20 దుక్కులు, నెల్లూరులో 10 దుక్కులు వరషం కురిసింది. బాపట్ల చుట్టూ గ్రామాలు పీకలోతు నీళ్ళలో మునిగి పోయాయి అమ్మనబ్రోలు, ఉప్పుగుండూరుమధ్య రైల్వేలైను కొట్టుకు పోయింది ..."

నారదుడు చెప్పిన వార్తలన్నీ మళ్లీ జ్ఞాపకం వచ్చాయి యింద్రుడికి

ఈలోగాబుధుడుపరుగెత్తుకొచ్చాడు

"ఈ విచిత్రం విన్నారా?"అన్నాడు వొస్తూనే, ఆ తెల్లగడ్డం నిలువెత్తు సన్నజీవి.

"ఏమది?" అన్నాయి ఇంద్రుడికళ్ళు.

"ఆంధ్ర ప్రదేశ్ లో కోస్తాజిల్లాలకు చెందిన ఒక మహానటుడికి సన్మానం చేయాలని సరంజామా చేశారట! ఆ మహానటుడు రంగంలో ప్రవేశించి ఇరవై అయిదేళ్ళయిందట! ఆ సందర్భంగా ఆ నటరాజ రాజును గాలిలోకి ఎత్తివెయ్యాలని జరుగుతున్న ప్రయత్నాలన్నిటినీ చూచి, ఇక్కడ మన స్వర్గలోకంలో ఉన్న కోస్తాజిల్లాల ప్రముఖ కళాకారులందరికీ ఒక్కపెట్టునవిచారం ముంచుకొచ్చిందట ఇంకేముంది! తామింత గొప్పవాళ్ళమైయుండి సన్మానాలు, సత్కారాలు, చేయించుకోలేక పోయామే అని ఒకరినిచూసి మరొకరు ఏడుపు సాగించారు. ముఖ్యంగా కృష్ణా, గుంటూరు, ఉభయగోదావరి జిల్లాల కళాకారులంతా ఇక్కడ ఏడుస్తూ ఉంటే ఆకన్నీరు కుంభవృష్టిగా అక్కడ కురవడం ప్రారంభించింది. వీళ్ల ఆయాసం పెద్ద తుపానైపోయింది ఇంకేముంది! నింగీ నేలా ఒకటైపోతోంది! వీళ్ళ ఏడుపుచూచి, రాయలసీమ, తెలంగాణా ప్రముఖులు నవ్వుకుంటున్నారు. మీరు వీళ్లని సముదాయించక పోతే కోస్తా జిల్లాలన్నీ బంగాళా ఖాతంలో కలిసి పోవడం ఖాయం..."

ఇంద్రుడు పంచె ఎగగట్టి "మాతలీ" అని అరిచాడు.


# చుక్కాని

జాతీయ పక్ష పత్రిక

సంవత్సరముచందా రు6.00లు

సుల్తాన్ బజార్

హైదరాబాద్